చిన్నకథ

# జానకి

రచన :
'కేరా'

పిల్లవాడికి నీళ్ళుపోద్దామని యెంతపిల్చినా, రాక పోగా, వీధివెంటపరుగెత్తించేసరికల్లా, జానకికి పట్టరానంత కోపంవచ్చింది. ఎలాగైతేనేం వాడిని పట్టుకొని వీపుమీద రెండు చరిచేసరికి—దాంతో వాడు మరీ మొండికెత్తి, యేడుస్తూపోయి, యిసకలో పొర్లాడటం ప్రారంభించాడు.

జానకికి ప్రాణం విసుగెత్తింది. పిల్లాడు యేమయిపోయినా సరేనని మొండికెత్తి, తనజీవితాన్ని తిట్టుకుంటూ యింటిలోకి వచ్చింది. ఇక మొగుడు వస్తాడని జ్ఞాపకం రావటంవల్ల వేడినీళ్లు కాచాలనే తన కర్తవ్యం, తాక్కున మెదడులో మెరిసింది. పొయ్యి రాజేసి, యెంత విసిరినా, పొగతప్పితే, మంటవచ్చే సూచనలు యేకోశానా కనబడలేదు. "పచ్చిమొద్దులు తెచ్చి మొగాన్నివేస్తే యిక సరిపోతుంది. ఇంట్లోవాళ్ళు యేమైపోతేనేం—వాళ్ళకేం, వచ్చేసరికల్లా వార్చి తయారుగా వుంచకబోతే సరి వకవరసన పంచాంగాలు విప్పుతారు" జానకికి వుక్రోషంతోసహా, పొగ కళ్ళల్లోకి వచ్చేటప్పటికి, కళ్ళవెంట నీళ్లుపిలువకుండానే తయారయాయి. తన యీ జీవితంలో సుఖపడినరోజు, ఒక్కటంటే ఒక్కటివుందీ ? తనేం నగలులేవనీ, నాణాలులేవనీ ఆయన మనస్సుకి కష్టం కల్గించిన పాపానపోలేదు యెప్పుడూకూడా—అన్నింటినీ సహించింది.

ఉద్యోగం చేస్తున్నారు.....యెలాగైతేనేం మహాగొప్ప వుద్యోగం...పట్టుమని తన వొక్క చీరకు సరిపోదు, ఆయన జీతమంతా కలిపితే. ఎదుగూ బొదుగూ లేని జీతపువుద్యోగం. ఎన్నాళ్ళని చేస్తారు ? చేయక యేంచేస్తారుకనుక...మానితే యిక దిక్కేదీ ?

మళ్ళా భర్తపడే కష్టాలు జ్ఞాపకం రావటంతోటీ, జాలివల్ల కొంతసానుభూతి కల్గింది. ఆనౌకరీని పట్టుకునే—పదిహేను-రూపాయల మాస్టరీగిరి-మేనేజరు యేమనిపోతాడో అనేభయం—అయినా దాన్నే వదలకుండావుంటూరు.

ఇష్టంలేకున్నా తండ్రి గదమాయించి, తల్లి బిక్కముఖం వేసేసరికల్లా—వొప్పుకున్నట్లుగా తల ఆడించింది జానకి. కాపరానికి వచ్చిన మొదట్లో భర్త అంటే అసహ్యము—యిష్టంలేనిపెళ్ళి—కాని క్రమేణా సంసారపోషణకు సుందరం పడేపాట్లు చూసింతరువాత, అది జాలిగానో లేక ప్రేమగానో పరిణమించింది.

"మాస్టారూ—" బయటనుంచి పిలుపు వినబడింది.

"మాస్టారున్నారండీ" మళ్ళీ అదేపిలుపు. ఎవరో చూద్దామని వీధిగుమ్మంలోకి వచ్చి జానకి నిశ్చేష్టితురాలయింది. ఆశ్చర్యపడింది — సంతోషపడింది— విచారమూ పొందింది.

అతను యీ మెవంక చూస్తూ అనలేక అన్నాడు "మాస్టారు వున్నారండీ"

ఇక యెలాగైతేనేం ధైర్యం తెచ్చుకుని జానకి అంది "రారా సాగు· అక్కడేనిలబడి వున్నావేం"

అతను యింకేమీ అనటంలేదు. ఒక్క "మాస్టారున్నారండీ" తప్పితే.

"లేరు, యింకా బడినుంచిరాలేదు. ఒక్క గంటలో వస్తారు...మంచినీళ్ళు కావాలా ?"

అక్కరలేదన్నట్టుగా తల ఆడించాడు. కుర్చీ వాల్చి కూర్చోమని బలవంత పెట్టింది.

"మాస్టారు రావటం ఆలస్యమవుతుందేమో, వెళ్ళి వస్తానండీ!" అన్నాడు.

అతను మాటమాటకు తనను 'అండీ' అని పిలవటం జానకికి యేమీ బాగాతోచలేదు. తను, సాధు చిన్నప్పటినుంచీ ఆడుకున్నారు. తన అదృష్టం బాగుంటే యిలా మాస్టారి పెళ్ళాం యెందుకు అవుతుంది...యెప్పుడూ తన సాధుదగ్గరనే వుండేది.

"తొందరగానే వస్తారులే. మాట్లాడి వెడుదువుగాని...స్నానానికి నీళ్లుపెట్టిరానా"

"వద్దు—వద్దండీ..."

"ఇందాకటినుంచీ యేమిటి 'అండీ'అని చంపుతున్నావు. నేను జానకినే...అంత గౌరవంగా పిలవనక్కరలా...మామూలుగా పేరుతోనే పిలు"

"మాస్టారు వచ్చింతరువాత మళ్ళీవస్తాను. తొందరగా పోవాలి. అదీకాకుండా..."

"అదీకాకుండా" అని ప్రశ్నార్థకంగా చూసింది జానకి.

"సామాను బండీతోసహా వీధిలోవుంది"

"ఇంతేగా, లోపలికి పట్టించనా ?"

"రానుపోను బండీ బాడుక్కి పిలిచా"

"ఫర్వాలేదు. డబ్బుయిచ్చి తిరిగి పంపెయ్యొచ్చు"

"తప్పకుండా వెళ్ళితీరాలి" వెళ్ళబోయాడు సాధు. జానకి తొందరగావచ్చి గుమ్మానికి అడ్డంగా నిలబడింది. జాలిగా మొగంపెట్టి, సగం యేడుపుతోనే అంది "పోనీ కాస్త కాఫీత్రాగి వెళ్ళరా సాధూ"

నిజానికి తన చిన్నప్పటి తన స్వంత జానకి మళ్ళీ తయారయినట్టుంది. సంధిగ్ధావస్థలో పడ్డాడు. మళ్ళీ తేరుకుని మామూలు సాధుఅయి అన్నాడు. ఈసారి యెంతో సహజంగా అనగల్గాడంటే నిజంగా ఆశ్చర్యపడాలిసిందే.

"వెళ్ళనియ్యి జానకీ, రైలుటైమవుతోంది"

నిశ్చలంగా అతనిని వొకసారిచూసి, మళ్ళీనవ్వుతూ అంది జానకి "యిప్పుడు యెక్కడ చదువుతున్నావురా"

"విశాఖపట్నంలో"

"ఈ దారిన యెన్నోసార్లు వెడతావు. ఒక్కసారిఅన్నా దిగి, నీజానకి యేమయిపోయిందోచూసి వెళ్ళావ్?"

అతను మాట్లాడలేకపోయాడు. జానకి అంది "నీకు, ఆమాత్రం అభిమానం లేకపోయిందా సాధూ? జానకి నీదికాలేదని కోపంగావుందికాదూ"


మదనకామేశ్వర లేహ్యము




బలవర్థకమయినది. మేహము, నిర్బాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాటలాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం—పెరిదేపి, నెల్లూరుజిల్లా.

"ఆమాటలన్నీ యెందుకు జానకీ!"

జానకి తల వంచుకుంది. ఇద్దరూ కొంతసేపు నిశ్శబ్దంగా నిలబడ్డారు.

"ఐనా, నీకు మాయిల్లు యెలా తెలిసింది?"

వీధిలో యిసకలో పొర్లాడుతున్న కుర్రాడిని చూపించి "మాస్టారియిల్లు 'యేదని' అడిగితే, యీ యిల్లు చూపించాడు...పాపం యెవరి అబ్బాయో"

"మా అబ్బాయే..." అంది జానకి.

"చక్కగా ముద్దొస్తున్నాడు"

కళ్లు కొంచెంగా పైకియెత్తి అతనిలోకిచూచి మళ్ళా యధాస్థితిని పొందింది. చెక్కిళ్లు యెఱ్ఱబడ్డాయి.

"ఇక వెడతాను జానకీ"

"కాఫీ తీసుకోవూ ... ఇప్పుడే... తయారు చేస్తా" యింకా తయారు చెయ్యాలనే కార్యం ఒకటి మిగిలివుందని తెలియగానే సాధు అన్నాడు "యెందుకులే జానకీ...ఆలస్యం అవుతుంది!"

"యేం, నాచేతి కాఫీకూడా త్రాగకూడదా? పోనీ రెండు తమలపాకులన్నా తీసుకో"

జవాబుకు నిరీక్షించకుండానే, వెళ్ళి రెండు ఆకులు, వక్కలు తెచ్చి, అతనివైపు అదేదృష్టితో అదేవిధంగాచూస్తూ, పరధ్యానంగా చేతికందించింది.

తన చిరపరిచిత జానకినిచూసి, యెన్నాళ్ళో అవబట్టి, మళ్ళాచూచుకొనే అవకాశం యెన్నాళ్ళకు కల్గుతుందో అన్న వుద్దేశంతో...అతనూ పరధ్యానంగా ఆమెచేతిని పట్టుకున్నాడు.

మళ్ళా వెంటనే స్పృహతెచ్చుకుని, చప్పున వదలి బండియెక్కి వెళ్ళిపోయాడు.

కనుచూపుదూరం వరకు జానకిచూస్తూనే వుంది. కనుకొలకులనుంచి నీరు...పైట చెంగుతో తుడుచుకుని, పిల్లవాడికోసం చూసింది. వాడు యింకా ఆ యిసకలో అలాగే పొర్లాడుతున్నాడు. ఏడుపుమానినా ఆయిసకలో...పంతానికి అక్కడే వున్నాడు.

ఎక్కడలేని వాత్సల్యం మళ్ళా హృదయంలో వుప్పొంగింది. ఒక్కపరుగునవెళ్ళి, పిల్లాడిని యెత్తుకుని తీసుకవస్తూ అంది "మాచిట్టి నాయనవుకదూ నిన్ను కొట్టాను కదమ్మా...నాన్నతో చెప్పి నన్ను తిట్టించుదువుగానిలే...యేదీ నవ్వు...ఒక్కసారి..."

అసలు పాపాయికి బ్రతిమాలే వాళ్ళనుచూస్తే కోపంరాదు. అందులో అమ్మ బ్రతిమాలుతోంది... ఒక్కనవ్వు నవ్వాడు.

హృదయానికి హత్తుకుంటూ అంది జానకి "నీఅమ్మనుకాదూ...మంచి అమ్మనేనాచిట్టీ...నీ అమ్మ యెంత మంచిదనుకున్నావ్ ... చెప్పలేనంత మంచిది."

పాపాయి "అవునన్నట్టు తల ఆడించాడు".

సంతోషంతో వంటిమీద తెలియకుండా పోయింది అనుకుంటూ కున్నాడు—

(అఖర్)

ఈశ్వర్స్

రత్నపురుష లేహ్యం

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

గనోక్యోల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతర ఔషధములకు లోబడనికేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్టు, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. ఋతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అన్ని గొప్ప మందులషాపులయందును దొరకును

ఈశ్వర ఫార్మసీ,

మద్రాసు.